వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 08 సెప్టెంబర్ 2022

సీఎం జగన్‌పై పులివెందులలో అసంతృప్తి

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులురెడ్డి,

శ్రీనివాసులురెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన అభిమానులు

వేంపల్లె, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :

సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై పులివెందులలో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవిలు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం వేంపల్లె మండలంలోని కుమ్మరాంపల్లెలో నరసింహులు, రెడ్డెయ్యలతో పాటు పలు కుటుంబాలు టీడీపీలో చేరారు. ఈ నేపథ్యంలో పార్టీలో చేరిన వారందరికీ ఆర్.శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవిలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి తన నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేయకపోవడం దారుణం అన్నారు. టీడీపీ అధికారంలో ఉంటేనే అన్ని ప్రాంతాలతో పాటు అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్, జిల్లా ఉపాధ్యక్షుడు తూగుట్ల రాఘవరెడ్డి, జిల్లా కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి, రఘునాథరెడ్డి, నాగభూషణంరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెరిగిన టమోట ధరలు : కిలో రూ.51లు

మదనపల్లె, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

టమోట ధరలు గత వారం రోజులుగా పెరుగుతున్నాయి. బుధవారం నీరుగట్టువారిపల్లెలోని టమోటా మార్కెట్‌యార్డులో పదికేజీల టమోటా బాక్స్ రూ.470నుంచి 510ల వరకు ధరలు పలికాయి. కిలో టమోటా రూ.51ధర పలికింది. దిగుబడి తగ్గడం, బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడం వల్ల ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. మార్కెట్‌యార్డుకు సాధారణంగా 500నుంచి 600మెట్రిక్ టన్నులు టమోటాలు రోజూ వచ్చేవి. అలాంటిది 173మెట్రిక్ టన్నులు మాత్రమే మార్కెట్‌కు వచ్చాయి. ఇన్నాళ్ళు ధరలు లేక నష్టాలు చవిచూసిన రైతులకు ధరలు పెరగడంతో కాస్త ఊరట చెందుతున్నారు. టమోటా వ్యాపార లావాదేవీల్లో మదనపల్లె మార్కెట్‌యార్డు రాష్ట్రంలోనే పేరుపొందింది. ఇక్కడనుంచి టమోటాలు రాష్ట్రంలోని ప్రధాన నగరాలతో పాటు తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఒడిస్సా, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలకు ఎగుమతి అవుతాయి.

మంగంపేట పునరావాసులకు మహర్ధశ

- గ్రామస్థులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రాయితీలు వర్తిస్తాయి - యుద్ధప్రాతిపదికన పునరావాసం ఏర్పాటు చేస్తాం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొరముట్ల, కలెక్టర్‌కు సమస్యలు తెలుపుతున్న గ్రామస్థులు

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ పరిధిలోని హరిజనవాడ, అరుంధతీవాడ, కాపుపల్లె గ్రామాలైన పునరావాసాలకు మహర్ధశ ఉందని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక మంగంపేట కాపుపల్లె గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు జిల్లా కలెక్టర్ గిరీష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన అధ్యక్షతన ప్రజల సమస్యలు పునరావస తరలింపు, ఇళ్లకు, భూములకు పరిహారం తదితర విషయాలపై చర్చించారు. అన్ని విధాలా మంగంపేట గ్రామస్థులకు మంచి జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆర్ఆర్ ప్యాకేజీ కింద గ్రామస్థులకు రావాల్సిన రాయితీలన్నీ వచ్చేలా చూస్తామన్నారు. గ్రామస్థులు అధైర్యపడొద్దు, అండగా ఉంటామన్నారు. అనంతరం కలెక్టర్ గిరీష మాట్లాడుతూ గతంలో సర్వే చేసిన ప్రకారమే కాకుండా ప్రస్తుతం ఉన్న ధరల ప్రకారం ఇళ్లకు ఆర్‌అండ్‌బీ అధికారుల అంచనాల మేరకు పరిహారం వచ్చేలా తమ వంతు కృషి చేస్తామన్నారు. 5 సెంట్లు స్థలం, రూ.7లక్షలు నగదు, ఉద్యోగం లేని వారికి రూ.5లక్షలు, ఉద్యోగం కావాలనే వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఓటీఎస్ ద్వారా ఇంటి స్థలం, డబ్బులు కావాలనే వారికి రూ.10లక్షలు ప్యాకేజీ ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో కొలతలు సరిగా లేవని కొన్ని అపోహలు ఉన్న వారి ఇళ్లకు రీ సర్వే చేయించి న్యాయబద్ధంగా గ్రామస్థులకు పరిహారం ఇస్తామన్నారు. అన్ని విధాలా పునరావాసం ఏర్పాటు నిర్మాణం పూర్తయ్యేంత వరకు అండగా ఉంటామని తెలిపారు. 5 సెంట్లలో రూ.1.50 లక్షలతో ప్రభుత్వం తరుపున ఇళ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేస్తామని, ఇళ్లు కట్టుకోలేని వారికి ప్రభుత్వమే ఇళ్లు కట్టిస్తుందన్నారు. అన్ని విధాలా ప్రభుత్వం ఏపీఎండీసీ సంస్థ గ్రామస్థుల అభివృద్ధికి వారి సమస్యల పరిష్కారానికి ఎన్ని వేళలా సహాయ సహకారాలుంటాయన్నారు. అనంతరం రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇళ్లకు సంబంధించి అధికారుల నివేదిక ప్రకారం ప్రస్తుత రేట్ల ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు. అన్ని గ్రామాలను మంగంపేట పంచాయతీలో చేర్చాలన్నారు. రైల్వే కమిటీ సలహాదారులు భరత్‌కుమార్ మాట్లాడుతూ భూముల సర్వే నెంబర్ 8లో కాట్రేవుడు, స్మశాన వాటిక, దేవాలయాలున్నాయని అలాగే తరలింపులో భాగంగా పశువుల బీడు స్థలాన్ని స్మశాన వాటిక దేవాలయాలకు ప్రత్యామ్నాయంగా భూములు చూపించి గ్రామస్థులకు న్యాయ బద్ధంగా చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు. యుద్ధప్రాతిపదికన గ్రామస్థులను తరలించాలన్నారు. మాజీ సర్పంచి శంకరయ్య మాట్లాడుతూ సర్వం ఏపీఎండీసీ సంస్థకు స్థలాలు, ఇళ్లను అందించామని, సంస్థ, ప్రభుత్వం, మంత్రి, ఎమ్మెల్యేలు చొరవ చూపి పరిహారం విషయంలో ప్రస్తుతం ఉన్న రేట్లను దృష్టిలో ఉంచుకొని పరిహారం ఇవ్వాలన్నారు. దళితులకు అందరికీ ఉద్యోగాలు ఇచ్చి అన్ని విధాలా దళితులకు భూములు లేని వారికి భూములు పంపిణీ చేయాలన్నారు. కొంత మంది పరిహారం ఎక్కువ ఇచ్చి మరికొందరికి తక్కువ ఇస్తున్నారని అలా కాకుండా రైతులందరికీ సమన్యాయం చేసి పరిహారం అందరికీ సమానంగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు జేసీ తమీం అన్సారియా, ఆర్డీవో కోదండరామిరెడ్డి, సీపీవో వెంకటరమణ, తహసీల్దారు పీరూమున్నీ, ఎండీవో విజయారావు, సీఐ విశ్వనాథరెడ్డి, ఎస్సై వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు వడ్డి సుబ్బారెడ్డి, కౌలూరు సుబ్రమణ్యంరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్మి నారాయణ, గల్లా రమణ, గల్లా శ్రీనివాసులు, బాలాజీ, కౌలూరు నారాయణరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారథి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

- రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

సంక్షేమ పథకాల రథ సారథి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లె మండలంలోని దిన్నెపాడు గ్రామంలో 2వ రోజు ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను ఆలకిస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమవ్వడానికి ఊరూరా కలియ తిరుగుతూ ప్రతి అవ్వను, ప్రతి అమ్మను, ప్రతి సోదరుడిని పలకరిస్తూ పింఛన్ అందుతున్నాయా, ఇల్లు కట్టుకున్నారా, అమ్మఒడి అకౌంట్‌కు చేరిందా అంటూ స్తానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులో కలిసి శ్రీకాంత్‌రెడ్డి ముందుకు సాగారు. ప్రతి పల్లెలోనూ వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు శ్రీకాంత్‌రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికారు. గజమాలలు వేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రతి ఇంటిలోనూ పెన్షన్‌తో పాటు ఏదో ఒక సంక్షేమ పథకం తమకు చేరుతుందని లబ్ధిదారులు శ్రీకాంత్‌రెడ్డికి తెలియజేస్తూ ఉండడంతో ఆనందం వెలిబుచ్చారు. అనంతరం నరసింహరాజుగారిపల్లెలోని వైఎస్ విగ్రహానికి గజమాల వేసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డిని స్మరించుకున్నారు. ప్రభుత్వం సబ్సిడీతో డ్రిప్, స్ప్రింకర్లు అందిస్తోందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సమస్యలపై ఆరా తీస్తూ.. పరిష్కారం దిశగా అధికారులకు సూచిస్తూ..

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని దిన్నెపాడు గ్రామం కృష్ణాపురం, దిన్నెమీదపల్లె, పర్వతరెడ్డిగారిపల్లె, నరసింహరాజుగారిపల్లె, వడ్డేపల్లె, బెస్తపల్లె, మాలపల్లె, ఎస్సీ కాలనీ తదితర గ్రామాల్లో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ యువ నాయకులు గజేంద్రారెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పర్యటించారు. గ్రామంలో సమస్యలపై ఆరా తీస్తూ పరిష్కారం దిశగా అధికారులకు సూచిస్తూ గ్రామంలో పర్యటించారు. కృష్ణాపురంలో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిని ఏర్పాటు చేయిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. దిన్నెమీదపల్లె సమీపంలో అంగన్‌వాడీ నూతన భవనం ఎదుట గ్రావెల్‌తో చదును చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంక్షేమ సంఘం అధ్యక్షులు లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, దృశ్య కళల అకాడమీ రాష్ట్ర డైరెక్టర్ హుసేన్, రవిరాజు, యువ నాయకులు గజేంద్రారెడ్డి, దిన్నెపాడు హరినాథరెడ్డి, మోహన్‌రెడ్డి, షేక్ వలీ సాహెబ్, ఉప సర్పంచ్ మహ్మద్ రఫీ, సుబ్బరాజు, దర్మరాజు, చిన్న బాషా, కాలాడి జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, తహసీల్దారు నాగప్రసన్న లక్ష్మి, ఎంపీడీవో గురుప్రసాద్, సర్పంచ్ బేగంబీ, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిశోర్, ట్రాన్స్‌కో ఏఈ కృష్ణయ్య, ఉద్యాన శాఖాధికారి నాగమణి, హౌసింగ్ ఏఈ జనార్ధన్, బాబ్జాన్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని బార్‌ల యజమానులు

- సమయపాలన పాటించని వైనం
- అధిక ధరలకు విక్రయాలు
- అమ్మకాల్లో పోటీ పడుతున్న బార్‌ల యజమానులు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

బద్వేలు, సెప్టెంబరు 07 ప్రభాతవార్త :

గత కొద్ది రోజుల క్రితం బద్వేలుకు రెండు బార్‌లు ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ యజమానులు నిబంధనలు పాటించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. గతంలో రెండు బార్‌లు ఉన్నప్పటికీ ఈ సారి టెండర్‌లో రెండు బార్లు దక్కించుకున్న యజమానులు పోటీ పడుతూ అమ్మకాలు సాగిస్తున్నారు. ప్రధానంగా ఎక్సైజ్ నిబంధనల ప్రకారం తూచా తప్పకుండా సమయపాలన పాటించడమేగాక గెజిట్‌లో ఉన్న విధంగా నిబంధనలు తప్పక పాటించాలి. అలా పాటించని యెడల అలాంటి షాపులపై చర్యలు తీసుకునే అధికారం అధికారులకు ఉంది. కానీ బద్వేలులో పోటీపడుతూ సమయపాలన లేకుండా ఇష్టానుసారంగా అమ్మకాలు సాగిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో మద్యంబాబులకు ఎప్పుడు పడితే అప్పుడు మద్యం దొరుకుతుంది. ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉదయం 11 నుండి రాత్రి 10 గంటల వరకు నిర్వహించాల్సి ఉండగా, దాని ప్రకారం ప్రభుత్వ దుకాణాలు అర గంట ముందుగానే మూతవేయడంతో మద్యంబాబులు బార్ల వైపు పరుగులు పెడుతున్నారు. ఇదిలా ఉంటే ఉదయం పూట మద్యం కోసం మద్యంబాబులు బార్ల వద్ద పడిగాపులు కాస్తుండడంతో ఇదే అదునుగా భావించిన బార్ల యజమానులు ఉదయం 7 నుండే వెనుక వైపు నుండి మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం. ఎవరూ ఏమీ చేయలేరనే ధైర్యంతో ఇష్టానుసారంగా సమయపాలన పాటించకుండా అమ్మకాలు సాగిస్తుండడంతో పలువురు మండి పడుతున్నారు. అయితే కొత్తగా బార్లు బద్వేలులో ప్రారంభించినప్పటికీ పోటీతత్వంతో రేట్లల్లో కూడా వ్యత్యాసాలు కనపడుతున్నాయి. అధిక ధరలతో విక్రయాలు సాగిస్తున్నట్లు సమాచారం. కడప బార్ల కంటే బద్వేలులో బార్లలో ఎక్కువగా అమ్ముతున్నారని కొంత మంది చెబుతున్నారు. కడపలో బార్లకు ప్రభుత్వం అధిక మొత్తంలో టెండర్లకు పిలుస్తుంది. దాని ప్రకారం బద్వేలులో ఈ ప్రాంత దామాషా ప్రకారం ప్రభుత్వానికి డబ్బు చెల్లించవలసి ఉంటుంది. దీన ప్రకారమే విక్రయాలు జరపాల్సి ఉంటుంది. కానీ అలా కాకుండా నగరాలకు ధీటుగా విక్రయాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారు. ముఖ్యంగా మద్యం షాపుల వద్ద మద్యం ధరల పట్టీ ఏర్పాటు చేయవలసి ఉన్నప్పటికీ ఇంత వరకూ ఏర్పాటు చేయలేదు. కానీ యధావిధంగా విక్రయాలలో తేడాలు జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు మాత్రం పూర్తిగా గాలికి వదిలేయడంతో బార్ల యజమానులు ఏది చెబితే అది జరుగుతుంది. అయితే ఉదయం నుండి కష్టపడి పనిచేసిన కూలీలు మద్యం షాపుల వైపు పరుగులు తీస్తారు. అన్ని రకాల మద్యం ప్రభుత్వ షాపులో దొరకక పోయినప్పటికీ బార్లలో దొరుకుతుందని పరుగులు తీసినా అక్కడ విక్రయిస్తున్న అధిక రేట్లతో బెంబేలు పెడుతున్నారు. వచ్చిన కూలీ డబ్బులంతా మద్యానికి ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు ప్రభుత్వ మద్యం షాపులు నిబంధనల ప్రకారం కాకుండా ముందుగా మూసివేయడంతో ఇదే అదునుగా భావించిన బార్ల యజమానులు అధిక రేట్లకు విక్రయిస్తున్నట్లు సమాచారం. దీనిపైన సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారా? లేక బార్ల యజమానులకు పూర్తిస్థాయిలో హక్కులు కల్పించి ఇష్టానుసారంగా అమ్మకాలు జరుపుకోవడమేగాక నిబంధనలు తుంగలో తొక్కి సమయపాలన లేకుండా జరుపుకోవచ్చని ఆదేశాలు జారీ చేస్తారో వేచి చూడాలి.

భక్తిలోనే శాంతి మార్గం : జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

రాయచోటి, సెప్టెంబర్ 7ప్రభాతవార్త:

భక్తిలోనే శాంతి మార్గం కనిపిస్తుందని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అభిప్రాయపడ్డారు. రాయచోటి రూరల్ మండలం బాలిరెడ్డిగారిపల్లెలో బుధవారం ఉదయం వైఎస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి బసిరెడ్డి సిద్దారెడ్డి, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డిలతో కలిసి గణనాథుని పూజలో పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న ఎస్పీకి సిద్దారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సిద్దారెడ్డి కుటుంబీకులు రాయచోటి సింగల్ విండో అధ్యక్షులు సుబ్బారెడ్డిలతో కలిసి హోమంలో పాల్గొన్నారు. వేద పండితులు మంత్రోచ్చరణలు, శాస్త్రోక్తంగా లడ్డు ప్రసాదాన్ని తీసుకెళ్లి గణనాథుని చేతుల్లో పెట్టారు. అనంతరం భక్తితో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో ఆధ్యాత్మికత చాలా వరకు లోపిస్తుందని సార్థం పెరిగిపోతుందని ఎస్పీ హర్షవర్ధర్ రాజు అన్నారు. భక్తి భయం ఉంటే ప్రజలు సక్రమైన మార్గాల్లో పయనిస్తారని ఆయన అన్నారు. ప్రజలందరూ మతసామరస్యాలకు అతీతంగా సోదర భావంతో కలిసిమెలిసి జీవనం సాగించినప్పుడే మానవుని మహోన్నతికి దోహదం ఏర్పడుతుందన్నారు. మారుమూల పల్లెల్లో సైతం వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేసి కులమతాలకు అతీతంగా ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాలిరెడ్డిగారిపల్లి గ్రామ ప్రజలు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషదం అమలయ్యేనా..!

ప్లెక్సీలు బ్యాన్ అయ్యేనా..!!

రాయచోటి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న ప్లాస్టిక్ నిషేధం అమలయ్యేనా! అని ప్రజల ఆందోళన కలిగిస్తుంది. ప్రస్తుత సమాజంలో ప్లాస్టిక్ వినియోగం విరివిగా పెరిగిపోయింది ప్లాస్టిక్ నిషేధం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ప్రజల్లో ఆందోళన మొదలైంది. ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ వినియోగం ఉంది అలాగే ఏ చిన్న కార్యక్రమం జరిగిన వివాహం జరిగిన ఫంక్షన్లో, పుట్టినరోజు, పదవి విరమణలు, చనిపోయిన వారికి నివాళులర్పించడం, హీరోలు పుట్టినరోజులు, రాజకీయ పార్టీల నాయకులకు స్వాగతం పలికే బ్యానర్లు ఇలా ఒకటి రెండు కాదు గ్రామాల్లో పట్టణ ప్రధాన సెంటర్లో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ బ్యానర్లే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం బ్యానర్లను బ్యాన్ చేయాలని నిర్ణయించడం జరిగింది ముఖ్యంగా ప్రతిపక్షాల ప్రచారానికి కళ్లెం వేసేందుకు అన్నట్లు కనిపిస్తుందని పలువురు రాజకీయ పార్టీల వర్గాలు పేర్కొంటున్నాయి అతి తక్కువ ధరకే ప్లెక్సీ అడుగు పది రూపాయలకు వస్తుండగా వస్త్రాలతో ప్లెక్సీ ప్రింట్ చేయాలంటే అడుగు 40 నుంచి 50 వరకు పడే అవకాశం ఉంది 20 అడుగుల బ్యానర్ ఇప్పుడు 500 రూపాయలకు వస్తే బట్టతో ప్రింట్ చేసి బ్యానర్ కు వెయ్యి రూపాయలు పైనే అవుతుందని ప్లెక్సీ నిర్వాహకులు తెలిపారు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల ప్రచారానికి కళ్లెం పెట్టేందుకు ఈ బ్యానర్ల బ్యాన్ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పలు పార్టీల శ్రేణులు వాపోతున్నారు. యువత ఎక్కువగా ఆకర్షితులైన జనసేన పార్టీ శ్రేణులు ప్రచారాన్ని సులువుగా తెలిపేందుకు గ్రామాల్లో ప్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటారు. ఈ నేపథ్యంలో వాటిని కట్టడి చేస్తే ప్రచార పర్వం దెబ్బతీయచ్చని ప్రభుత్వం భావిస్తుంది అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సోషల్ మీడియా వేదికగా పబ్లిసిటీ ఉందని ప్రతి పక్షాలకు నిలువరించేలా కట్టడి చేస్తుందని వాపోతున్నారు.

ప్లెక్సీలు అసలు ప్లాస్టిక్ కాదంటున్న యజమానులు:

ప్లెక్సీలు, ప్రింటింగ్ యజమానులు అసలే ప్లెక్సీలు ప్లాస్టిక్ కాదని వాపోతున్నారు సులువుగా కరిగిపోయేలా రీసైక్లింగ్ చేసుకునే వీలు ప్లెక్సీలకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం కారణంగా ప్లెక్సీ ప్రింటింగ్ పై ఆధారపడి జీవనం సాగించే ఓనర్లు వర్కర్లు మిషన్ ఆపరేటర్లు పూర్తిస్థాయిలో ఆర్థిక ఇబ్బందులు పడే అవకాశం ఉండడంతోపాటు జీవన భృతి కోల్పోతారని పేర్కొంటున్నారు మెటీరియల్ అందించే సంస్థలు సైతం నష్టపోతాయని అసలే ప్లాస్టిక్ కాని బ్యానర్లను ప్లాస్టిక్ అనడం దారుణమని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ నిర్ణయంతో సామాన్యులకు షాక్:

చిన్న చిన్న పండుగలు జాతరలు శుభకార్యాలు వివాహ వేడుకలు జరుపుకుంటే సామాన్యులు 300 నుంచి పై స్థాయిల చిన్నపాటి బ్యానర్లు వేసుకొని వాటిని చూస్తూ తమ జీవితంలో జరిగిన సుఖసంతోషాలను ఆస్వాదిస్తుంటారు. అలాంటిది బట్టతో బ్యానర్ ప్రింట్ చేయాలంటే సామాన్యులకు భారంగా పరిణమిస్తుంది 20 అడుగుల సైజులో బట్టతో ప్లెక్సీ ప్రింట్ చేయాలంటే 1000 అవుతుంది అంతకంటే ఎక్కువ సైజులో బట్టతో బ్యానర్ చేయడం కష్టం అవుతుంది. ప్రస్తుతం వాడుతున్న బ్యానర్లు తక్కువ ధరలో లభ్యమవుతున్నాయి. ఒక అడుగు పది రూపాయలు ఉండగా బట్టతో తయారు చేసిన బ్యానర్ కారణంగా 40 నుంచి 50 వరకు ఖర్చు అవుతుంది. ప్రచారానికి కొనసాగించడం కష్టంగా మారే అవకాశం ఉందని పలువురు ప్రజలు బహిరంగంగా పోతున్నారు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్లెక్సీ యజమానులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం పునరాలోచించి ప్లెక్సీలు కొనసాగించాలని షాపు యజమానులు కోరుతున్నారు. లేకపోతే యజమానులు కార్మికులు ఇబ్బందులు పడతారని పలువురు ప్లెక్సీ యజమానులు వాపోయారు.

పంట పోలంలో పడిన గుంత

చింతకొమ్మదిన్నె సెప్టెంబరు:7 ప్రభాతవార్త

వర్షాకాలం వచ్చిందంటే సికె దిన్నె పరిదిలోని పలు గ్రామాలలోని వ్యవ సాయ పోలాలల్లో బావులను తలపించే విదంగా పెద్ద గుంతలు ఎర్పడు తాయి. గుంత ఎర్పడటంతో పాటు అగుంతలో బావిని తలపిం చే విదంగా నీరు సంమృద్ధిగా ఉండటం అందరినీ అచ్చేర్య పరుస్తుంది. అదే కోవలోనే బుదవారం మండల పరిదిలోని బయనపల్లె గ్రామానికి చెందిన రైతు పసుపు పంటలో బావిని తలపించే విదంగా పెద్ద గుంత పడింది. అ గుంతలో నీళ్లు అదికంగా కనించడం జరుగుతుంది.గతంలో సికె దిన్నె, నాగిరెడ్డిపల్లె, మామిళ్లపల్లె గ్రామాలలోని రైతుల పోలాలలో గుంతలు ఎర్పడటం సహజంగా జరుగు తన్నాయి. పోలాలలో పడటం వలన ఎలాంటి ప్రాణహాని ఉండదు అదే ఇళ్ల మద్యలో, ఇళ్లలో పడితే పరిస్తితి ఎమిటని ప్రజలు భయ బ్రాంతులకు గురి అవు తున్నారు. అదికారులు మాత్రం ఇలాంటివి ఎమీకావని చెబుతున్నారు.

ట్రాన్స్‌కో, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులపై సభ్యులు ధ్వజం

మండల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపిపి

కురబలకోట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

ట్రాన్స్‌కో, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల తీరుపై సభ్యులు ధ్వజమెత్తారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపి దస్తగిరిసాబ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. కనసారివారిపల్లె పంచాయితీలోని పలు గ్రామాల్లో విద్యుత్ స్థంభాలు నాటారని, అడివిపల్లెలో ఆరునెలల క్రితం విద్యుత్ స్థంబాలు నాటారని ఇంతవరకు తీగలు లాగలేదని సర్పంచ్‌లు ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, సులోచన శ్రీనివాసులు అధికారుల తీరుపై మండిపడ్డారు. కమతంపల్లె, మొలకవారిపల్లె, అంగళ్ళులో ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపులోడు వల్ల తరచూ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఎంపిపి దస్తగిరి సాబ్, ఎంపిటిసి త్రివేణిలు తెలిపారు. సమస్యను పరిష్కరిస్తానని లైన్ ఇన్స్‌పెక్టర్ రామలింగారెడ్డి సమాదానం ఇచ్చారు. ఎగువకొంగవారిపల్లె, జన్నేవారిపల్లె, మొలకావారిపల్లెలో తాగునీటిసమస్య నెలకొందని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దాదంవారిపల్లె సర్పంచ్ అమరావతమ్మ, మొలకావారిపల్లె ఎంపిటిసి త్రివేణిలు అధికారుల దృష్టికి తెచ్చారు. ప్రతిరైతు తప్పనిసరిగా వేసిన పంటకు ఈకేవైసి చేయించుకుంటే పంటనష్టపరిహారం, బీమా సదుపాయాలు వర్తిస్తాయని ఏఓ రమణ తెలిపారు. తహశీల్దార్ భీమేశ్వర్ రావు పనితీరును సమావేశంలో ప్రసంగించారు.మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ద్వారక నాథ్‌రెడ్డి ప్రత్యేకచొరవ చూపి సిసిరోడ్లు, తారురోడ్లు, ఆర్‌బికెలు, సచివాలయాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఉమాపతిరెడ్డి, తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, జడ్పిటిసి, తదితరులు పాల్గొన్నారు.

బాలికలు కష్టపడి చదవాలి

కడప లీగల్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

వెనకబడిన తరగతులకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, విద్యను బోధించే ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తెచ్చే విధంగా కష్టపడి చదవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి ఎస్.కవిత విద్యార్థులనుద్దేశించి అన్నారు. కడప నగరం కోఆపరేటీవ్ కాలనీలో ఉన్న వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప

పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన పుస్తకాలు పంపిణీ

కడప, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

కడప నగరంలోని స్థానిక ఆర్తి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బుధవారం విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేయడం జరిగినది పాఠశాల అధ్యక్షులు పుచ్చల పల్లి సంధ్య ఆదేశానుసారం పాఠశాలలో విద్యార్థులు అందరికీ ఆర్తీ పాఠశాల డైరెక్టర్ యమ్. భాగ్యమ్మ ఉచితంగా విద్యాబోధన, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాల పంపిణీ, ఉచిత యూనిఫాం, ఉచిత భోజన సదుపాయాలలో, భాగంగా బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. చిల్డ్రన్ ఫర్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో గత సంవత్సరం లాగే ఒకటి నుండి పదవ తరగతి విద్యార్థులకు 7లక్షల 48 వేల విలువగల పాఠ్యపుస్తకాలను ఆర్తీ పాఠశాల డైరెక్టర్ యమ్. భాగ్యమ్మ విద్యార్థులకు ఉచితముగా, విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు పాఠశాలలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యతను పరిశీలించే అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌ను సందర్శించిన జిల్లా వ్యవసాయాధికారి

మైదుకూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

బుధవారం మైదుకూరు ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌ను జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వర రావు సందర్శించారు. ల్యాబ్ నందు విత్తనాలు, ఎరువుల నాణ్యతను పరీక్షించే విధానాన్ని పరిశీలించారు. ఈ అగ్రిల్యాబ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. రైతులకు నాణ్యమైన, విత్తనాలు, ఎరువులు అందింస్తామని తెలిపారు. ఆర్‌బికెలలకు వచ్చిన విత్తనాలు, ఎరువులు ముందుగానే పరీక్ష చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. మైదుకూరు ల్యాబ్ నందు ఇప్పటి వరకు 131 (చట ం) శాంపిల్స్, 72 ఆర్‌బికె శాంపిల్స్, 250 రైతులకు శ్యాంపిల్స్‌ను పరీక్ష చేయడం జరిగిందని ల్యాబ్ వ్యవసాయాధికారి టి. సుజనకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు యం. క్రిష్ణమూర్తి, ఎఓటి సుజనకుమారి, ఎఇఓ టి. స్వప్న తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇ-క్రాప్ వేగవంతం

- వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య

బద్వేలు రూరల్, సెప్టెంబరు 07 ప్రభాతవార్త :

రైతులకు ఇ-క్రాప్ పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేస్తున్నట్లు వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ లోపు పంట వేసిన రైతులందరూ పంట నమోదు కార్యక్రమం ఇ-క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలని పేర్కొన్నారు. రైతులు పంట నమోదు చేసుకోవడం ద్వారా రైతు భరోసా, పంట భీమా, రైతు రుణాలు, సబ్సిడీ రుణాలు తదితర పథకాలు అందుతాయని, ముఖ్యంగా డ్రోన్ కెమెరాలకు ప్రభుత్వ సబ్సిడీ క్రింద ఇస్తుందని, ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఇ-కేవైసీనిరైతులు నమోదు చేయించుకోవాలని సూచించారు.

పేదల అభివృద్ధే ప్రధాన ధ్యేయం

ఎమ్మెల్యే డా॥ దాసరి సుధ

బద్వేలు రూరల్, సెప్టెంబరు 07 ప్రభాతవార్త :

సామాన్య, పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డా॥ దాసరి సుధ పేర్కొన్నారు. మండల పరిధిలోని పెద్ద కేశంపల్లి, శంకరాపురం, శివరాం నగర్, శ్రీనివాసపురం గ్రామాలలో బుధవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రతి గడపను సందర్శించారు. సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేసి ప్రభుత్వం ద్వారా వారు పొందిన లబ్ధిని వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం అనతి కాలంలోనే అమలుచేసి సంక్షేమ పథకాలలో ఎక్కడా కొరత లేకుండా ప్రతి కుటుంబానికి అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పెద్ద పోలిరెడ్డి, జడ్పీటీసి చిన్న పోలిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామసుబ్బారెడ్డి, మాజీ మండల కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసి సుజాత, వైసీపీ యువజన విభాగం జిల్లా నాయకులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, చింతలచెరువు సర్పంచ్ ఆరెళ్ళ పద్మావతి, వేణుగోపాల్, వైస్ సర్పంచ్ రవికుమార్ రెడ్డి, పంచాయతీ నాయకులు జయసుబ్బారెడ్డి, పోగుల మల్లేశ్వర్ రెడ్డి, పొన్నవోలు గోపిరెడ్డి, పొన్నా నారాయణ, సిద్దయ్య, ఇస్మాయిల్, వెంకటరమణ, మల్లయ్య, వెంకట సుబ్బయ్య, మల్లిఖార్జున, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ సిద్దయ్య, విఆర్వో జగదీశ్వర్ రెడ్డితో పాటు మండల స్థాయి అధికారులు, సచివాలయ స్థాయి అధికారులు, ఆశా వర్కర్లు, ఐసీడీసి సిబ్బంది, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాశాఖాధికారికి ఘన సన్మానం

పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 7ప్రభాతవార్త:

మండల సర్వసభ సమావేశంలో కలెక్టర్ విజయరామరాజు చేతుల మీదుగా అవార్డు తీసుకున్న ఎంఈవో రఘురాంను బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు శాలువ కప్పి పూలమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు ఎంఈవో రఘురామిరెడ్డి చేసి సేవలను వారు కొనియాడారు. ఎన్ని సమస్యలు ఎదురొచ్చినా వారిని ఎదుర్కొని విద్యావ్యవస్థను గాడిలో పెట్టి అందరి చేత శభాష్ అనిపించుకున్నారన్నారు. జిల్లాలోనే ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా అవార్డు పొందిన ఆయనను పలువురు అభినందించారు.

నాయకులు కార్యకర్తలకు అండగా ఉండాలి

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

తెదేపా బలోపేతానికి నాయకులు, కార్యకర్తలకు అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని 49వ డివిజన్ తెదేపా కార్పొరేటర్ జి.ఉమాదేవి అభిప్రాయపడ్డారు. బుధవారం కడప ఉమ్మడి జిల్లాల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉమాదేవి మాట్లాడుతూ కడప నగరపాలక సంస్థ పరిధిలో 50 డివిజన్లు ఉండగా అందులో 49వ డివిజన్ తెదేపా అభ్యర్థిగా విజయం సాధించినట్లు పేర్కొన్నారు. కార్పొరేటర్ ఎన్నికల్లో నాకు, నాకుటుంబానికి ఎన్నో ఇబ్బందులు, అడ్డంకులు వచ్చినప్పటికీ వాటిని అధిగమించి విజయం సాధించినట్లు గుర్తు చేశారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని ఒత్తిళ్లు పెట్టినా ప్రజలు మా వెంట ఉండి మమ్మల్ని ఆదరించారన్నారు. అటువంటి ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. అర్ధరాత్రి ఏ ఆపద వచ్చినా ఆదుకునేందుకు మా కుటుంబం సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక అరాచకాలు, అన్యాయాలు ఎక్కువయ్యాయని బాధను వ్యక్తం చేశారు. జిల్లాలో భూ బకాసురులు ఎక్కువయ్యారని ఆరోపించారు. సమస్యలను అధిగమించాలన్నా, పార్టీ బలోపేతం కావాలన్నా పార్టీ నాయకులు అండ ఉండాలన్నారు. వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. నారా లోకేష్ ఆధ్వర్యంలో రాబోయే సాధారణ ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని, నారా చంద్రబాబునాయుడు మళ్లీ సీఎం అవుతారని జోష్యం చెప్పారు.

రాహుల్ గాంధీ పాదయాత్ర విజయవంతం కోసం పూజలు

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టనున్న భారత్ జోడో పాదయాత్ర విజయవంతం కావాలని ఎంతో ప్రసిద్ధిగాంచిన కడప నగరంలోని అమీన్ పీర్ దర్గాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, మాజీ జిల్లా అధ్యక్షుడు నజీర్ అహ్మద్‌లు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా దర్గాకు విచ్చేసిన నేతలకు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరీఫుల్లా దర్గాలో పూల చాదర్‌ను ఏర్పాటు చేసి స్వాగతం పలికారు. అమీర్ స్వామి చేత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు మాట్లాడుతూ 7వ తేదీ నుంచి రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ప్రతిష్టాత్మకంగా పాదయాత్ర భారత్ జోడో పేరిట చేపట్టనున్నారని ఆయనకు అల్లా అనుగ్రహం పొంది పాదయాత్ర విజయవంతం కావాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావుతో పాటు మాజీ జిల్లా అధ్యక్షుడు నజీర్ అహ్మద్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరీఫుల్లా, జిల్లా అధ్యక్షుడు ఖాదర్‌ఖాన్, ఎన్ఎస్‌యూఐ నేత తిరుమలేష్, బీసీ నేతలు జోడు నాగరాజు, గాండ్ల కృష్ణమూర్తి, శ్రీనివాసులు, కర్నాటి చంద్రశేఖర్‌రెడ్డి, వేణుగోపాల్, సూర్యుడు, సత్యం పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

- ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మునగా శ్రీనివాస్, మునగా సతీష్‌కుమార్

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

నగరంలోని ఎన్‌జీవో కాలనీలో మా తల్లిదండ్రులకు చెందిన సర్వే నెంబర్ 91/1, ప్లాట్ నెంబర్ 468, 469లలో స్థలంలో కొంత భాగాన్ని శంకరాపురం చెందిన రాజ్‌కుమార్ అనే వ్యక్తి దొంగ డాక్యుమెంట్లను సృష్టించుకొని ఆ స్థలంలో నిర్మాణం చేస్తున్నారని, అధికారులు నిర్మాణం చేయకుండా ఆపి మాకు స్థలం ఇప్పించాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మునగా శ్రీనివాసులు, బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ మునగా సతీష్‌కుమార్‌లు తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ స్థలంలో 2019లో నిర్మాణం చేపడుతుండగా నాయకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి సర్వే చేయించామని, అధికారులు ఆ స్థలం మాదే అని సర్వే చేసి కట్ట డాలు నిలిపివేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అక్రమ నిర్మాణం చేపడుతున్న రాజ్‌కుమార్ కొంత మంది రాజకీయ నాయకుల అండదండలతో ప్రభుత్వాధికారులను తప్పుదోవ పట్టించి అక్రమ నిర్మాణాలు చేయకూడదని చెప్పినప్పటికీ కమిషనర్ సోకాజ్ నోటీసులు ఇచ్చినా లెక్క చేయకుండా రాజకీయ నాయకుల అండతో దురాక్రమణ చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై వారు మాట్లాడుతూ ఉన్నతాధికారులు మాకు వెంటనే న్యాయం చేయాలని ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యాదాల రమణ, గోపాల్, సత్య నారాయణ, పెనుబాల, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయండి

కడప వైద్య విభాగం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని ప్రణాళికాబద్ధంగా కష్ట పడి నిరంతరం కృషి చేసినప్పుడే తమ లక్ష్యాన్ని సాధించగలరని నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఉప విద్యా శాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక ఇంటర్నేషనల్ ఫ్రీల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు స్కూల్ డైరెక్టర్ వివేకానందరెడ్డి మర్యాదపూర్వకంగా ఆయనను శాస్త్రోక్తంగా కడప జిల్లాకు ఆహ్వానించారు. ఆయనకు దుశ్శాలువాలతో సన్మానించారు. విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో కూడా సర్వతోముఖాభివృద్ధి చాలా ముఖ్య మని, చదువు మార్కులే కాకుండా ప్రతి ఒక్క విద్యార్థి అన్ని రంగాల్లో ముం దుకు వచ్చినప్పుడే దేశాన్ని అభివృద్ధి చేసి చాణిక్యత మంచి ఆలోచనలు విద్యార్థులు వస్తాయని ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ముందుండాలన్నారు. క్రీడల్లో కూడా రాణించాలన్నారు. కడపకు ఇంత అభి మానంతో ఆహ్వానించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని, ప్రతి విద్యార్థి కి ఆయన ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరి కృష్ణ, బీఈడీ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి రజియా, ఏవో ఓబుల్‌రెడ్డి, పీఈటీ జయచంద్ర, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయండి

దువ్వూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

జగనన్న కాలనీలలో లబ్ధి దారులచే పక్కా గృహ నిర్మాణ లక్ష్యాలు సాధించాలని ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీ డీవో కార్యాలయంలో గృహ నిర్మాణం, వివిధ అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో దువ్వూరు, ఎడమడక, గుడిపాడు, చింతకుంట గ్రామాల్లో జగ నన్న కాలనీలు ఏర్పాటు చేశామని, గుడిపాడు, చింతకుంటలలో పురో గతి ఉందని, మిగతా చోట లేదన్నారు. అందువల్ల గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు లబ్ధిదారులను ప్రోత్సహించాయి లబ్ధిదారులు పక్కా గృహాలు నిర్మించుకొనేలా చూడాలన్నారు. గ్రామ సచివాలయ భవన నిర్మా ణాలు కొన్ని చోట్ల పూర్తి కాలేదని, వాటిని పూర్తి చేసేలా చూడాలన్నారు. ఆర్‌బీకేలు, హెల్త్ క్లినిక్‌లు, మిల్క్‌సెంటర్ పనులు కూడా ప్రారంభించాలన్నారు. సమావేశంలో తహసీల్దారు రమాకుమారి, ఏఈలు శివకుమార్, సుబ్రమణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

పీఎం కిసాన్‌పై అవగాహన

దువ్వూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అందజేసే పీఎం కిసాన్ నిధిపై బుధవారం మండలంలోని నీలాపురం, కృష్ణంపల్లె గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించినట్లు వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. పీఎం కిసాన్‌కు బుధవారం చివరి రోజు కావడంతో ఆ రెండు గ్రామాల్లో పర్యటించి ఈకేవైసీ చేసుకోని రైతులకు అవగాహన కల్పించి ఈకేవైసీ చేయించారు. మండలంలో ఇంకా కొంత మంది ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉందని, రాత్రికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కేంద్రాలను పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులు ఎప్పటికప్పుడు తెప్పించేలా చూడాలని ఆదేశించారు.

ప్రబలుతున్న జ్వరాలు...పట్టించుకోని అధికారులు

అల్లాడుతున్న ప్రజలు

రైల్వేకోడూరు, సెప్టెంబరు 7 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండల పరిధిలోని పలు ప్రాంతాల్లోని ప్రజలు విషజ్వరాలతో అల్లాడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా నారాయణరాజు పోడు, శెట్టిగుంట, కుక్కలదొడ్డి, పట్టణంలోని పలు వీధుల్లో విస్తారమైన వర్షాలకు దోమలు పెట్రేగి విషజ్వరాలు విజృంభిస్తున్నాయని పట్టణంలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వాతావరణ ప్రభావం వల్ల ఆకస్మిక వర్షాలు కురవడం, దీంతో డెంగ్యూ, మలేరియా తదితర దోమలు విజృంభిస్తుండడంతో చిన్నారుల నుండి వృద్ధుల వరకు జ్వరాలు విజృంభిస్తున్నాయని పట్టణంలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్స్ విధుల్లోకి రాకుండా కేవలం వైద్య సిబ్బంది ద్వారానే ఉచిత మందులు పంపిణీ చేసి వ్యాధి నిర్ధారణ లేకుండా మందులను అందజేస్తున్నారని మండలంలో భారీ ఆరోపణలు ఉన్నాయి. దీనిపై జిల్లా ఉన్నత వైద్యాధికారి చొరవ చూపి గ్రామీణ ప్రాంతాల్లో, అటవీ సమీప ప్రాంతాల్లోని గ్రామాల్లో ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలంలోని 22 పంచాయతీల్లో గ్రామ సచివాలయ అధికారులు, సర్పంచులు పారిశుద్ధ్య పనులపై జాగ్రత్తలు వహించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎండీవో విజయారావు సూచించారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ వై.కోట, బాలిరెడ్డిపల్లె, గాదెల, నూతనపల్లి తదితర అటవీ శివారు గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. గ్రామాల్లో అపరిశుభ్రత లేకుండా చూడడంతో పాటు ఆహారపు అలవాట్లలో మార్పు, వ్యక్తిగత పరిశుభ్రత తదితర వాటి పట్ల అప్రమత్తంగా ఉండి వైద్య ఆరోగ్య సిబ్బంది సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ఈయన వెంట ఈవోపీఆర్డీ కృష్ణమూర్తి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

శశాంక్ మృతి బాధాకరం : ఎమ్మెల్యే

ఓబులవారిపల్లె మండలం చిన్నంపల్లె పంచాయతలో ఉన్న లింగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏనుగల శేషయ్య మనవడు ఏనుగుల శశాంక్ రాయల్(19) మృతి చెందడం ఎంతో బాధాకరమని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే పెద్దకర్మకు హాజరై మృతుడు శశాంక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు శశాంక్‌కు ఎంబీబీఎస్‌లో ఉచిత సీటు వచ్చిందని ఆయన ఎంతో కష్టపడి భవిష్యత్తులో వైద్య వృత్తి ఎంచుకొని 10 మందికి సేవ చేయాలనే ఉద్దేశంతో మంచిగా చదివే వారని ఇటీవల డెంగీ జ్వరం సోకి అకాల మరణం చెందడం మనసును కలచివేసిందని ఆయన దుఃఖించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భవిష్యత్తు ఉన్న యువకుడు మృతి చెందడంతో కుటుంబంలోనూ, గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుపాల్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఒకరి నేత్రదానంతో ఇద్దరికి చూపు నివ్వొచ్చు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

నేత్రదాన పక్షోత్సవాల సందర్భం గా జిల్లా అందత్వ నివారణ సంఘం అధ్వర్యంలో మంగళవారం తాళ్ళమాపురం హైస్కూల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పిల్లలకు నేత్రదానం మీద అవగాహన కొరకు రాత పరీక్ష పెట్టి అందులో నుండి మొదటి, రెండవ, మూడవ బహుమతులు నిర్ణయించి 6మందికి బహుమతులు డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ హిమబిందు ద్వార అందజేశారు. ఇందులో ఆప్తాల్మిక్ అధికారి కేజే రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఒకరు నేత్రదానం చేస్తే ఇద్దరికీ చూపు ఇవ్వ వచ్చు అని తెలిపారు.భారతదేశము లో కార్నియల్ బ్లైండ్ నెస్ తొ సుమారు 1,90000 పూర్తిగా చుపులేనివారు ఉన్నారని,మరియు ప్రతి సంవత్సరం 20,000 మంది పెరుగుతున్నారు అని, ఇప్పటికే పది లక్షల మంది ఆపరేషన్ కొరకు వేచి వున్నారని,కావున ప్రతి ఒక్కరు మరణం తరువాత నేత్రదానం చేసి పూర్తి అందులకు కంటి చూపు ఇవ్వాలని కోరారు . కార్నియల్ బ్లైండ్ నెస్ బ్యాక్టీరియల్ కెరటైటిస్, వైరల్ కెర టైటిస్, ఫంగల్ కెర టైటిస్, విటమిన్ ఎ లోపము వలన వచ్చే ట్రకోమ వ్యాధుల వల్ల కార్నియా అంత కూడా తెల్లగా పొర రావడం వలన పూర్తి చూపు కొల్పతారని, కావున ఇలాంటి 5సమస్యలు ఉన్నవారు వెంటనే కంటి డాక్టర్ ను సంప్రదించాలని కోరారు. డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ అంధత్వం అనేది దృష్టి లోపం ఉన్నవారు సరి అయిన సమయము లో కళ్ళ జోడు వాడకపోవడం, పౌష్టిక ఆహారం తీసుకోకపోవడం, కంటిశుక్లాలు ముదిరిన వారు వెంటనే ఆపరేషన్ చేయించు కొకపోవడం, నీటి శుక్లాలు వ్యాధికి వైద్యం తీసుకోకపోవడం ,డయాబెటిక్ రిటినోపతి, కార్నియల్ ఒపాసిటీ, ట్రకోమ వ్యాధులను గుర్తించక పోవడం వలన వస్తుందని తెలిపారు, అలాగే మనిషి మరణించిన తరువాత 6 గంటలలోపే కనుగుడ్డు తీసి భద్రపరచి,72 గంటల లోపు ఇతరులకు అమర్చాలని తెలిపారు. కావున ప్రతి ఒక్క విద్యార్థి ఈ విషాలన్నింటినీ పెద్దలకు తెలిపి నేత్రదానం అవగాహన కల్పించాలని కోరారు . ఈ ప్రోగ్రాం లో కల్లూరు డాక్టర్ శివ ప్రసాదరెడ్డి, హైస్కూల్ హెడ్మాస్టర్ గోపీనాథ్ రెడ్డి, ఆప్తాల్మిక్ అధికారి లక్ష్మి కర్ రెడ్డి, ఎంఎల్హెచ్పీ వెంకటేష్, ఏఎన్ ఎమ్ సులోచన అశా కార్యకర్తలు స్టూడెంట్స్ పాల్గొన్నారు.

నిషేధిత గుట్కా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

- రూ.50వేలు విలువ చేసే గుట్కా స్వాధీనం

కడప క్రైం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

కడప నగరం, చిన్నచౌకు ఏరియా ఏపీఎస్ ఆర్టీ బస్టాండు ఔట్ గేటు వద్ద సుంకు ప్రహ్లాద అనే వ్యక్తి గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తుండడంతో అతన్ని అరెస్టు చేసినట్లు చిన్నచౌకు ఎస్సై రోషన్ తెలిపారు. డీఎస్పీ వెంకట శివారెడ్డి ఆదేశాల మేరకు చిన్నచౌకు సీఐ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో తన సిబ్బందితో దాడులు నిర్వహించి అతన్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. అతని వద్ద నుంచి రూ.50వేలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా ఆరోగ్యమాత గ్రామోత్సవం

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

కడప నగరంలో ప్రధానమైన ఆరోగ్యమాత గ్రామోత్సవం కడప మరియాపురం చర్చీ వద్ద నుంచి బుధవారం సాయంత్రం 7 గంటలకు ప్రారంభమైంది. ఆరోగ్యమాత ఉత్సవాల్లో భాగంగా ప్రతి సంవత్సరం సెప్టెంబరు 7, 8 తేదీల్లో ఆరోగ్యమాత తిరునాళ్ల ఘనంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా గ్రామోత్సవం మరియాపురం నుంచి బిల్టప్, మోచంపేట, 2వ గాంధీ బొమ్మ, వన్‌టౌన్, ఏడురోడ్ల కూడలి, రైల్వేస్టేషన్ రోడ్డు మీదుగా కోటిరెడ్డి సర్కిల్, ఎర్రముక్కపల్లె, మహవీర్ సర్కిల్, అటు నుంచి ఆరోగ్యమాత చర్చీ వరకు ఊరేగింపు జరిగింది. అనంతరం రాత్రి 10 గంటలకు బిషప్ ఆరోగ్య మాత చర్చీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపులో భాగంగా భక్తాదులు మాతకు పూలమాలలు, టెంకాయలు సమర్పించి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో బిషప్‌లు, వేల మంది క్రైస్తవ సోదరీ సోదరులు ఊరేగింపులో పాల్గొన్నారు.

డాక్టర్ బిరుదు ప్రదానం చేయడం గర్వించదగ్గ విషయం

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

మున్సిపల్ ఛైర్మన్, పులివెందుల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వల్లెపు వరప్రసాద్‌ను జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 20 మంది కుల సంఘ నాయకులు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజులు మాట్లాడుతూ పేద ప్రజలకు చేసిన సేవలు గుర్తించి కెనడా ప్రభుత్వం డాక్టర్ బిరుదను వల్లెపు వరప్రసాద్‌కు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. రాష్ట్ర స్థాయిలో ఒక బీసీ నాయకుడికి ఇలాంటి అరుదైన గౌరవం లభించడం బీసీలు గుర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొప్పుల శివయాదవ్, మహిళా అధ్యక్షురాలు నారాయణమ్మ, మహిళా నాయకురాలు జింకా జయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు పస్తం అంజి, రవిచంద్ర, ఆర్ల గంగయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు సీఆర్ఐ జయంత్, ముఖ్య సలహాదారులు ఖాదర్‌బాషా పాల

12న మండల సర్వసభ్య సమావేశం

ములకల చెరువు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

ఈ నెల 12వ తేదీ సోమవారం ములకల చెరువు మండలం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు తప్పక హాజరుకావాలన్నారు. అదే విధంగా మండల స్థాయి అధికారులతో పాటు గ్రామ స్థాయి అధికారులు కూడా మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి మండలంలో జరిగిన, జరగనున్న కార్యక్రమాలపై నివేదికతో రావాలని ఆయన కోరారు.

శ్రీవారికి ఊరేగింపుగా పవిత్ర సమర్పణ

తంబళ్లపల్లె, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె శ్రీ లక్ష్మీప్రసన్న వేంకటేశ్వర ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారికి పవిత్ర సమర్పణ ఊరేగింపు మధ్య జరిగింది. ఉదయం టీటీడీ ప్రధాన అర్చకులు మనికంఠ బట్టార్, కృష్ణ ప్రసాద్ బట్టార్ ఆధ్వర్యంలో స్వామి వారితో పాటు శ్రీదేవి భూదేవీలకు ప్రత్యేక పూజలతో పాటు చతుస్థార్చనం నిర్వహించారు. అనంతరం పవిత్ర సమర్పణను ఆలయ మాఢ వీధుల్లో ప్రత్యేక వాయిద్యాలు, అర్చకుల మంత్రోచ్చారణల మధ్య ఊరే గింపు అనంతరం స్వామి వారికి చతుస్థార్చనం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ముని చెంద్రాయులు, ఆలయ ఇన్‌స్పెక్టర్ ంరెడ్డి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు స్థానిక భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారి పవిత్రోత్సవాల్లో పాల్గొని అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పొందారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

తంబళ్లపల్లె, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జరిగిన రక్తదాన కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్లు మెడికల్ ఆఫీసర్ హిమ శైలజ పేర్కొన్నారు. ఉదయం మదనపల్లె బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా.లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేయడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్నగా పేర్కొన్నారు. రక్తదానం చేస్తే ఆ రక్తం ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తులకు ఉపయోగపడుతుందని మరో ప్రాణాన్ని పరోక్షంగా రక్షించిన వారవుతారన్నారు. రక్తదానం వల్ల ఎలాంటి అపాయం లేదని ఆరోగ్యవంతంగా, ఉల్లాసంగా ఉంటారని రక్తదానం చేసి ఆదర్శవంతంగా నిలవాలన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారిని అభినందించారు. కార్యక్రమంలో ఐసీటీసీ సిబ్బంది చందు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రేపు తంబళ్లపల్లె మండల సమావేశం

తంబళ్లపల్లె, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం సర్వసభ్య సమావేశం ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 9వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆనంద్ కుమార్ విలేకరులకు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు. అధికారులు తమ అభివృద్ధి పనుల నివేదికలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మండలంలోని వీఆర్వోలు, కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఇతర అధికారులు తప్పక హాజరై ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

విద్యార్థులు సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి : సిఐ సురేష్

కలికిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

విద్యార్థులకు ఏ సమస్యలు వచ్చినా ఆర్థస్థైర్యం కోల్పోకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని వాల్మీకిపురం సిఐ బిఎన్.సురేష్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని సుందరమ్మ కాలనీలో ఉన్న జడ్పిహైస్కూల్‌లో బుధవారం అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. కొందరు విద్యార్థులు సమస్యలు వస్తే ఆత్మహత్యలు చేసుకోవడం, భయోందనలు చేయడం జరుగుతోందిన అలా చేయకుండా ధైర్యంగా ఉండాలని విద్యార్థులకు సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానన ఉపాధ్యాయులు సంపత్‌కుమార్, ఏఎస్ఐ మదుసూదనచారి, హెడ్‌కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, మహిళా కానిస్టేబుల్ తేజోవతిలు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించండి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జడ్పిటిసి ఉదయ్‌కుమార్, బొమ్మనచెరువు సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి అన్నారు. బొమ్మన చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డెవలెప్‌మెంటు సొసైటి సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి రోగులు ఆసుపత్రులకు అధికంగా వస్తారని వైద్యులు అందు బాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ప్రస్తుతం జ్వరాల సీజన్ కావడంతో గ్రామాల్లో వైద్యులు వైద్యశిభిరం నిర్వహించాలన్నారు. ఆసుపత్రికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు సంబంధింత అధికారులతో మాట్లాడుతామని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు ఎస్ఎం.స్వాతి, ప్రియాంక, డాక్టర్ ప్రియాం క, వైకాపా నాయకులు వెలుగు చంద్రలతో పాటు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ప్రముఖ వస్త్ర వ్యాపారి బండారి దుంగాల్‌చంద్ మృతి

మదనపల్లె, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

మదనపల్లెకు చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారి బండారి దుంగాల్‌చంద్ బుధ వారం గుండెపోటుతో మృతి చెందారు. ఈయన మదనపల్లెలోని ఆర్ఆర్‌వీధిలో ఉన్న దిలీప్ ఫ్యారడైజ్ వస్త్ర దుకాణ యజమాని దిలీప్‌కుమార్‌కు స్వయాన సోదరుడు, దుంగాల్ చంద్ గత కొన్ని ఏళ్ళుగా మదనపల్లెలో వస్త్ర వ్యాపారంతో పాటు పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఉదయం ఇంటిలో ఉండగా చాతి నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు తెలిపారు. అప్రమత్తమైన కుటుంబీకులు దుంగాల్‌చంద్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. పట్టణ ప్రముఖులు మృత దేహానికి నివాళు లర్పించి సంతాపాన్ని తెలిపారు.

అంధులైన విద్వాంసులకు రూ.35వేలు విరాళం

బి.కొత్తకోట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

విశాఖపట్నంకు చెందిన అంధులైన విద్వాంసులకు రూ.35 వేలు విరాళంగా బి.కొత్త కోటలోని రాఘవన్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు అందజేశారు. విశాఖ పట్నంకు చెందిన సంగీత మాధురి అసోసియేషన్ ఫర్ ద బ్లైండ్ వారి ఆధ్వర్యంలో అంధులైన విద్వాంసులచే స్థానిక రాఘవన్ స్కూల్ నందు గాన కచ్చేరి నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముగ్ధులైన స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి తలా కొంత పోగు చేసి రూ.35వేలు నగదును సంగీత మాధురి అసోసియేషన్‌కు అందజేశారు. సేవా భావంతో విరాళాలు అందజేసిన పాఠశాల విద్యార్థులకు సంగీత మాధురి అసోసియేషన్ వారు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవన్ పాఠశాల కరెస్పాండెంట్స్ రఘురామ్, వేణుమాధవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ. వంద కోట్లతో అభివృద్ధి పనులు

– మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిల సహకారంతో రూ.వంద కోట్ల నిధులతో అభివృద్ధిలో పరుగులు పెడుతున్నట్లు మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మల్లయ్య కొండ ఆలయం, రోడ్డు, గెస్ట్ హౌస్, తాగునీరు ట్యాంక్‌లు, పెద్దేరు ప్రాజెక్టు పార్క్, కాలువల మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. చరిత్రలో లేని విధంగా కన్నెమడుగు నుంచి ములకల చెరువు హైవేకి లింకు రోడ్డు, రేకుల కుంట నుంచి కడప హైవే రోడ్డుకు లింకు రోడ్డు, కోటకొండ నుంచి కడప హైవేకి లింకు రోడ్డు, అదే విధంగా ప్రతి గ్రామంలో వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, తారు రోడ్లు, తాగునీటి సౌకర్యం పనులు, డ్రైనేజీ కాలువలు, దళిత వాడల్లో రోడ్లుతో పాటు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో తంబళ్లపల్లె మరింత అభివృద్ధి చెందాలంటే తంబళ్లపల్లెలో భారీ పరిశ్రమలు, డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్, మహిళా విలేజ్ నిర్మిస్తే బెంగళూరు వెళ్లిన వలస కూలీలకు జీవనోపాధి, రోజు విద్యార్థులు, బాలికలు శ్రమకోర్చి బస్సుల్లో మదనపల్లెకు వెళ్లడానికి ఇబ్బందులు తప్పుతాయని ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఆత్మహత్య మహాపాపం : సిఐ మురళీక్రిష్ణ

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

భగవంతుడు మనకు ప్రసాదించిన నిండునూరేళ్ళ జీవితాన్ని సుఖమయం చేసుకోవాలే కాని ఆత్మహత్య మహాపాపం అంటూ రెండవ పట్టణ సిఐ మురళీ క్రిష్ణ అన్నారు. బుధవారం స్థానిక జడ్పిఉన్నత పాఠశాలలో ఆత్మహత్యలు పరిష్కార మార్గాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా సిఐ మాట్లాడుతూ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురౌతాయని వాటిని జయించేందుకే నిరంతరం శ్రమించాలని, తల్లిదండ్రులు మీ మీద పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గురువుల పట్ల గౌరవంగా భక్తి భావాన్ని కలిగి ఉండి క్రమశిక్షణతో చదువుకోవడం వల్ల జీవితంలో ఉన్నత శిఖరాలు ఆదిరోహించ వచ్చునని తెలిపారు. జిల్లా ఎస్పి హర్షవర్ధన్‌రాజు అధికారుల ఆదేశాల మేరకు డిఎస్పి రవిమనోహరాచారి పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థులచే ఆత్మవిశ్వాసం నింపే విధంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యా యులు రెడ్డన్నశెట్టి, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

భోజనం శుభ్రంగా, నాణ్యతగా ఉండాలి : ఎంపిపి

కురబలకోట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

పాఠశాలల్లో మద్యాహ్నా భోజనం శుభ్రత, నాణ్యత, రుచిగా చేయాలని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల హెడ్‌మాస్టర్లు మద్యాహ్న భోజన నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లా డుతూ మద్యాహ్న భోజనం నాణ్యతగా నిర్వహించాల న్నారు. పరిసరాలను పరి శుభ్రంగా ఉంచాల న్నారు. శుద్ధజల మంచినీరు అందిం చాలన్నారు. వారానికి ఒక్కసారి పాత్రలు, మద్యాహ్న భోజన నిర్వాహణ గదులు శుభ్రంగా ఉండేలా చూడా లన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ దిలీప్‌కుమార్, ఎంఈఓ ద్వారకనాథ్ పాల్గొన్నారు.

కుక్కల బాబోయ్..కుక్కలు

నిమ్మనపల్లె, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె వాసులు కుక్కలబెడదతో బెంబేలెత్తుపోతున్నారు. ప్రధాన రహదారుల్లో కుక్కలు గుంపులు, గుంపులుగా తిరుగుతూ కనిపించిన వారిపై దాడికి ప్రయత్నిస్తున్నాయి. రాత్రి వేలల్లో ద్విచక్ర వాహనదారులు వెంటపడుతూ తరుముతున్నాయి. దీంతో పలువురు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి బోల్తాపడి గాయపడిన సంఘటనలు కోకొల్లలు, అలాగే విద్యార్థులపై విరుచుకుపడు తున్నాయి. స్థానికుడు మునిస్వామికి చెందిన నాలుగు గొర్రెలను కుక్కలు గుంపులుగా వెళ్ళి ఇటీవల కరవడంతో గొర్రెలు మృతి చెందాయి. ఫలితంగా మునిస్వామి అనే రైతు అప్పులపాలయ్యాడు.

కోడెపందెం ఆడుతున్న ముగ్గురు అరెస్టు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

కోడెపందెం ఆడుతున్న ముగ్గరిని రూరల్ సిఐ బుధవారం అరెస్టు చేసినట్లు తెలిపారు. రూరల్ మండలంలోని బొమ్మనచెర్వు పంచాయితీ కోటకొండపల్లె వద్ద కొడిపందెలు ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో ముగ్గరిని అరెస్టు చేసినట్లు వారి వద్ద నుంచి రూ.3450లు స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 20 వార్డు త్యాగరాజ వీధిలో సిమెంటు రోడ్లు కాలువల నిర్మాణానికి 15 లక్షల 30 వేల రూపాయల అంచనా వ్యయంతో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. ఇటీవల గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో త్యాగరాజ వీధిలో రోడ్డు కాలువలు సమస్య ను ప్రజలు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి దృష్టికి తెచ్చారు. సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే రాచమల్లు స్పందించి త్వరితగతిన పనులు చేపట్టేందుకు అధికారులు ఆదేశించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా 120 మీటర్ల పొడవుతో రోడ్లు ఇరుపక్కల కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాగేంద్రారెడ్డి వైసిపి నాయకులు రమేష్ వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు టౌన్ బ్యాంక్ ఉపాధ్యక్షులు అక్రమ్ మహమ్మద్ గౌస్ కౌన్సిలర్ కమల్ భాష కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

5 ట్రాక్టర్లు సీజ్

కమలాపురం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

ఎర్రగుంట్ల నుంచి ఐదు ట్రాక్టర్లు రాయల్టీ అధికారుల అనుమతి లేకుండా రాళ్లను తోలుతుండడంతో ఏడీ రాజేష్‌కుమార్ బుధవారం వాటిని సీజ్ చేశారు. పట్టుకున్న ఐదు ట్రాక్టర్లను కమలాపురం పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఏడీ కార్యాలయం వద్ద రాయల్టీ అనుమతులు తీసుకొన్న తరువాత వాటిని విడుదల చేస్తామని పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన మంగళవారం రాత్రి బి.కొత్తకోటలో జరిగింది. బాధితుల కథనం మేరకు బి.కొత్తకోటలోని బిసి కాలనీకి చెందిన రెడ్డెప్ప కుమారుడు చౌడప్ప(32) నర్సరీ నిర్వహిస్తున్నాడు. వేపలపల్లెలో తన బంధువులను కలిసేందుకు తన వెంట వెంకటేష్(40)తో కలసి ద్విచక్రవాహేనంలో వేపనపల్లెకు వెళ్లారు. సొంత పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో మార్గమద్యంలో తాకాటంవారిపల్లె వద్ద ఎదురుగా వచ్చిన మరో ద్విచక్రవాపనం వేగంగా ఢీ కొంది. ఈ ప్రమాదంలో చౌడప్ప, వెంకటేష్‌లు తీవ్రం గా గాయపడడంతో గమనించిన స్థానికులు బాధితున్ని 108లో జిల్లా ప్రభుత్వా సుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సలు నిర్వహించారు. బి.కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేశారు.

వాడి వేడిగా కొత్తపల్లె సర్వసభ్య సమావేశం

ఒప్పందపు కార్మికుల తొలగింపు విషయంలో ఇరువర్గాలు చెరోదారి

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచా యతీలో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, సెక్రటరీ నరసింహులు అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం వాడి వేడిగా జరిగినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో పంచాయతీ పరిధిలో కాంట్రాక్టు ఒప్పందంపై గత ఏడు సంవత్సరాలుగా పని చేస్తున్న దాదాపు 14 మంది పారిశుధ్య కార్మికులను తొలగించే విషయమై సుదీర్ఘ చర్చ జరిగినట్లు, ఒక వర్గం వైసీపీ నేతలు కార్మికులను తొలగించాలని పట్టు పడగా మరో వర్గం విభేదించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ దాదాపు పద్నాలుగు మంది కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులను తొలగించాలని చేసిన ప్రతిపాదనను తాను పూర్తిగా వ్యతిరే కిస్తున్నానని, వీరందరు పంచాయతీ పరిధిలో గత ఏడు సంవత్సరాలుగా విధులకు ఎటువంటి ఆటంకం గైర్హాజరు లేకుండా పని చేశారని, కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, అలాంటి వారిని విధుల నుండి తొలగించాలని ప్రతిపాదన చేయటం హేయమైన చర్యగా ఆయన అభిప్రాయపడ్డారు. పంచాయతీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు మెండుగా జరుగుతుండగా, ఒక వర్గం వార్డు మెంబర్లు అడ్డుకునే ప్రయత్నం చేయటం సరి కాదన్నారు. పారిశుధ్య కార్మికురాలు సుధా మాట్లాడుతూ పద్నాలుగు మంది పారిశుధ్య కార్మికులను తొలగించటానికి చేసిన ప్రతిపాదనను తాము వ్యతిరేకిస్తున్నామని, ఇదే సంఘటన భవిష్యత్తులో పునరావృతం కావచ్చునన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాము వారం రోజుల వరకు విధులను బహిష్కరించి సమ్మెకు వెళుతున్నట్లు సర్పంచ్ కొనిరెడ్డికి విజ్ఞప్తి చేశారు.అనంతరం 11వ వార్డు సభ్యులు లక్ష్మి నారాయణరెడ్డి మాట్లాడుతూ అజెండాలో పొందుపరిచిన పద్నాలుగు మంది పారిశుధ్య కార్మికులను తాము గతంలో ఎన్నడూ చూడలేదని అందుకే కార్మికుల తొలగింపు అంశంపై చర్చను ప్రస్తా వించామని తెలిపారు. ఈ సమావేశానికి ముందస్తు చర్యల్లో భాగంగా రూరల్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

లడ్డూ ప్రసాదాన్ని స్వీకరించిన భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

గొరిగెనూరు గ్రామంలో జరిగిన వేలం పాటలో లడ్డూను టీఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంటు అధ్యక్షుడు గొరిగెనూరు సుధీర్‌రెడ్డి ఈనెల 5వ తేదీన దక్కించుకున్నారు. తనకు రాజకీయంగా అండగా ఉంటున్న టీడీపీ జమ్మలమడుగు ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి రానున్న రోజుల్లో ప్రజల ఆధరణ పొంది ప్రజా బలంతో రానున్న 2024 ఎన్నికల్లో జమ్మలమడుగులో తెదేపా జెండాను ఎగురవేయాలని దానికి కావాల్సిన బలాన్ని ఆ గణనాథుడు ఇస్తాడని తెలిపి దేవగుడిలోని భూపేష్‌రెడ్డి స్వగృహంలో బుధవారం లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, మణికంఠ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గజానన ఉత్సవాలు

– 8 రోజులుగా అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

జమ్మలమడుగు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణంలోని నెహ్రూ నగర్ వీధిలో శ్రీకాణిపాక వరసిద్ధి వినాయక సేవా సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 31వ తేదీ వినాయక చవితి సందర్భంగా వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు, యువకులు భక్తులందరూ కలిసి 9 రోజుల పాటు వినాయకుడి విగ్రహాన్ని నిలిపి ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ప్రతి రోజు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అలాగే వినాయ చవితి పండగ నుంచి ప్రతి రోజు సాయంత్రం భక్తులకు అల్పాహారం అందిస్తూ రాత్రి సమయాల్లో చిన్నారులు, మహిళలు యువకులు అందరూ కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. బుధవారం 8వ రోజు మధ్యాహ్నం దాదాపు 3వేల మంది భక్తులకు కమిటటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు. మహిళలకు, చిన్నారులకు పలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. 8వ తేదీ ఉదయం 10 గంటలకు వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జన కార్యక్రమంలో కానిపాక వరసిద్ధి వినాయక సేవా సంఘం నిర్వాహకులు హరి, సభ్యులు సూరి, తేజ, చక్రవర్తి, హుసేన్, కరీం, పండు, శేఖర్, ఈశ్వరయ్య, రాజా, భక్తులందరూ విరివిగా పాల్గొని వినాయక నిమజ్జనం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

వ్యక్తిని కాపాడిన పోలీసులు

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లెకు కూతవేటు దూరంలో ఉన్న దొరి చెరువులో ఓ వ్యక్తి దూకి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తుం డగా ఎస్సై వినోద్‌కుమార్‌కు అందిన సమాచారం మేరకు వెంటనే పోలీసులు చెరువు దగ్గరికి వెళ్లి శ్రీనివాసులు అనే వ్యక్తిని కాపాడామని ఎస్సై వినోద్‌కుమార్ తెలిపారు. ఆయన వివరాల మేరకు చింతకొమ్మదిన్నె మండలం మద్దిమడుగు గ్రామానికి చెందిన శ్రీనివాసులు భార్య భర్తల మధ్య గొడవతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకొని చనిపోవాలని లక్కిరెడ్డిపల్లె సమీపంలోని దొరి చెరువు వద్ద కాళ్లకు రాళ్లు కట్టుకొని చెరువులో దూకే సమయంలో హుటాహుటిన తనతో పాటు సిబ్బంది వెళ్లి రక్షించామన్నారు. ఈ మేరకు తన బంధువులకు ఫోన్ చేసి కుటుంబ సభ్యులకు శ్రీనివాసులను అప్పగించామన్నారు.

ఘనంగా గణనాథుని నిమజ్జనాలు..

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 7, ప్రభాతవార్త

వినాయక చవితి పురస్కరించుకొని మండలంలో వాడ వాడలా వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేశారు. విగ్రహ ఏర్పాటు చేసిన 8వ రోజు కావడంతో అన్ని గ్రామాల్లో ఘనంగా వినాయకుడి నిమజ్జనాలు నిర్వహించారు. లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలి వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద మాజీ సర్పంచ్ చెన్నరాయుడు, సర్పంచ్ అహల్యా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, యువకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో అత్యుత్తమ పోలీసుస్టేషన్ అవార్డు రేసులో తలమంచిపట్నం

సర్వే నిర్వహించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ప్రతినిధి బృందం

కడప క్రైం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:

జిల్లాలోని తలమంచి పట్నం పోలీసు స్టేషన్ 2022 సంవత్సరానికి గాను జాతీయ స్థాయిలో ప్రతిస్టాత్మక అత్యుత్తమ పోలీసు స్టేషన్ అవార్డు రేసులో నిలిచింది. దేశ వ్యాప్తంగా ఎంపికైన 74 పోలీసుస్టేషన్లు ఈ అవార్డుకు పోటీ పడుతుండగా అందులో వైఎస్ఆర్ జిల్లా నుంచి తలమంచిపట్నం పోలీసుస్టేషన్ ఎంపిక కావడం విశేషం. కేంద్ర ప్రతినిధి బృందం స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడి పోలీసుల పనితీరు, పెట్రోలింగ్ చేస్తున్న తీరు, ప్రజలతో మమేకమయ్యే విధానం అంశాల ఆధారంగా అత్యుత్తమ పోలీసు స్టేషన్‌ను కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఎంపిక చేసి ప్రకటించడం జరుగు తుంది. ఈ నేపథ్యంలో బుధవారం తలమంచిపట్నం పోలీసుస్టేషన్‌లో ఫిర్యా దుల విభాగంలో పోలీసుల తీరు ఎలా ఉంది, కేసులు నమోదు, పోలీసు స్టేషన్‌లోని లాకప్ గదులు, రైటర్, రిసెప్షన్, ఆరుబయట పార్కింగ్, ప్రాంగణంలోని భవనాలు, రికార్డులు తదితర వాటిని పరిశీలించి సర్వే చేసి ఫొటోలు తీసు కున్నారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జమ్మలమడుగు డీఎస్పీ నాగరాజు, రూరల్ సీఐ వెంకట కొండారెడ్డి, ఎస్సై గోపినాథ్‌రెడ్డిలతో మాట్లాడి పలు విషయాలపై బృందం ప్రతినిధులు ఆరా తీశారు. అనంతరం చిన్నకొమెర్ల, తలమంచిపట్నంతో పాటు మరో 8 గ్రామాల్లో విస్తృతంగా పర్య టించ

వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో హుండీలు లెక్కింపు

బ్రహ్మంగారి మఠం, సెప్టెంబరు 07 ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్య క్షేత్రమైన బ్రహ్మంగారి మఠంలోని జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో భక్తులు స్వామివారికి హుండీల ద్వారా సమర్పించిన కానుకలను బుధవారం ఆలయ ప్రాంగణంలో దేవస్థానం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో పూర్వపు మఠాధిపతి శ్రీ వీరభోగ వసంత వెంకటేశ్వర స్వామి మొదటి భార్య కుమారులు వెంకటాద్రి స్వామి, దత్తాత్రేయ, రెండవ భార్య పెద్ద కుమారుడు గోవింద స్వామి వారి సమక్షంలో లెక్కింపు నిర్వహించగా 35,14,230 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. అలాగే 30 గ్రాములు బంగారు, 760 గ్రాములు వెండి వస్తువులను భక్తులు సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, అన్నమయ్య జిల్లా అసిస్టెంట్ కమీషనర్ విశ్వనాథ్, ఆలయ సిబ్బంది, బ్యాంకు సిబ్బంది,భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శంకర నారాయణరెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే ద్వారక

రామాపురం, సెప్టెంబర్ 7ప్రభాతవార్త:

మండల ఉపాధ్యక్షుడు నందలూరి రవి శంకర్‌రెడ్డి తండ్రైన నందలూరి శంకర్ నారాయణరెడ్డి దశదిన కర్మఖండ సందర్భంగా శంకర్ నారాయణరెడ్డి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి నివాళులు అర్పించి, అనంతరం వైస్ ఎంపిపి రవిశంకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డిలను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయనతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫిజియోథెరపితో ఆరోగ్యం ఫదిలం

రాజుపాళెం,సెప్టంబర్07,ప్రభాతవార్త.

ఫిజియోథెపితో ఆరోగ్యం పధిలంఅని ప్రముఖ ఫిజియోథెపిస్టు డాక్టర్ సర్వేస్ తెలిపారు.సెప్టంబర్ 8 గురువారం ప్రపంచపిజియోథెరపి దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలోని తమ పిజియోథెపి కేంద్రంలో రోగులకు ఉచితంగా చికిత్స చేయబడునని ఆయన తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవం ప్రజలకు గుర్తుండే విధంగా,దాని ప్రాముఖ్యతను,నేటి సమాజానకుఆచికిత్సయొక్క ఆవశ్యకతను వివరించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రాచీన కాలంలో ఈచికిత్సకు ఎంతో ప్రాధాన్యత ఉండేదని,దానిఅవసరం ఇప్పుడుకూడా ఎంతో ఉన్నదని వైద్యుల సలహామేరకు చికిత్స పొంది దీర్ఘకాలంగా ఆరోగ్యంగా ఉండుటకు ఫిజియోథెరపి ద్వారా సాధ్యమౌతుందని తెలిపారు.

గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

పులివెందుల, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :

ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలను గడువులోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పులివెందుల ఆర్డీవో వెంకటేశులు సూచించారు. బుధవారం పులివెందుల మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మండల స్థాయి హౌసింగ్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. వివిధ మండలాల్లో పురోగతిపై ఆయన సమీక్షించారు. నిర్దేశించిన సమయంలో హౌసింగ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, తహసీల్దారు మాధవకృష్ణారెడ్డి, హౌసింగ్ డీఈ వీరన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అధికారులు కృషి చేయాలి

పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 7ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలంలోని మండల ఉపాధ్యక్షుడు సి. బాషా అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామాలు సైతం పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు సి. బాష అధికారులను ప్రజాప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసు్తన్నారని ఆయన అన్నా రు. అదే విధంగా గ్రామాల్లోని ప్రజా సమస్యలపై ప్రతిఒక్కరు కృషి చేయాలన్నా రు. త్రాగునీరు, పారిశుద్ధ్యం డ్రైనేజీలు తదితర సౌకర్యాలపై దృష్టి సారించాలని ఆయన కోరారు. పోరుమామిళ్ళ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సిబ్బం ది కొరత ఉందని వైద్య సిబ్బంది అధికారులకు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లారు.కార్యక్రమంలో ఎంపిడివో నూర్జహాన్, ఎంఆర్‌వో విజయకుమారి, ఎంఈ వో రఘురాంరెడ్డి, అన్ని గ్రామాల అధికారులు,

జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

రాయచోటి టౌన్, సెప్టెంబర్ 7ప్రభాతవార్త:

రాయచోటి ఎస్ఎన్ కాలనీ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం అదనపు జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ శైలజ ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ ప్రజలకు అందుతున్న సేవలు, రికార్డులను అలాగే రక్త, గల్ల పరీక్ష రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిబి పేషంట్లపై దృష్టి సారించాలని టెస్టులు అధికంగా చేయాలని ఇచ్చిన టార్గెట్‌లో సకాలంలో పూర్తి చేయాలని తెలియజేశారు. వచ్చిన రోగులకు తగు సలహా సూచనలు ఇస్తూ వైద్య సేవలు అందించాలని సూచించారు. అంతేకాకుండా సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.కార్యక్రమంలో టిబి జిల్లా సూపర్వైజర్ నాగేంద్ర, ఎస్టీఎస్ నాగేష్ వైద్యాధికారి జ్యోతి, ల్యాబ్ టెక్నిషియన్ వెంకటరామి రెడ్డి, స్టాఫ్ నర్స్ హైమావతి, నిరీషా, ఫార్మసిస్ట్, ఇందిరమ్మలు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్దపై శిక్షణ కార్యక్రమం

చిట్వేలి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు బుధవారం మండల విద్యాశాఖ అధికారి మహేశ్వర్‌రావు అధ్యక్షతన మండల పరిధిలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు, వంట ఏజెన్సిలకు సంయుక్తంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుచి, నాణ్యత, ప్రామాణికంగా భోజనాన్ని పిల్లలకు అందించాలని, ఎక్కడా లోపం లేకుండా చూడాలని సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, తల్లి దండ్రుల కమిటిఛైర్మన్ రెడ్డమ్మ, ఉపాధ్యాయులు,వంటఏజెన్సిలు,సిఆర్‌పిలు పాల్గొన్నారు.

మెరుగైన బోధనతో విద్యార్థులకు భవిష్యత్తుకు దోహదపడండి

పులివెందుల, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :

అధ్యాపకులు మెరుగైన బోధన చేయడం ద్వారా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడాలని జేఎన్‌టీయూ అనంతపురం వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జి.రంగ జనార్ధన్ అన్నారు. బుధవారం పులివెందుల జేఎన్‌టీయూను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. కాలేజిలో జరుగుతున్న లెక్చరర్స్ కాంప్లెక్స్, స్కిల్ డెవలప్‌మెంట్ సెల్, బ్యాంకు మరియు క్యాంటిన్ భవనాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి వేగవంతం చేయాలన్నారు. ఎన్ఏసీ, ఏఐసీటీఈ సాధించుటకు కావల్సిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జి.ఎస్.ఎస్.రాజు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

గజవాహనమెక్కిన శ్రీరంగడు

పులివెందుల రూరల్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :

పులివెందులలో వెలసిన శ్రీరంగనాథస్వామి బుధవారం భక్తాదులకు గజవాహనంపై ఎక్కి దర్శనమిచ్చారు. నూలుపూజోత్సవాల్లో భాగంగా ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను గజవాహనంపై కూర్చోబెట్టి భక్తాదులకు దర్శింపచేశారు.

ఆత్మహత్యలు చేసుకోవద్దు

పుల్లంపేట, సెప్టెంబరు 7 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం ఆదర్శ పాఠశాలలో బుధవారం స్థానిక ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి ఆత్మహత్యలపై సమావేశం నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు ఎస్ఐ పంపిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల కలిగే కష్ట నష్టాల గురించి ఆయన ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తెలియజెప్పారు. ఆత్మహత్యలు ఏవిధంగా ప్రేరేపిస్తాయనే విషయాలను ఆయన తెలియపరిచారు. సమావేశంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్‌తో పాటు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం

– డిఎల్‌డివో రామకృష్ణయ్య

బద్వేలు రూరల్, సెప్టెంబరు 07 ప్రభాతవార్త :

బద్వేలు రెవిన్యూ డివిజన్ డెవలప్‌మెంట్ అధికారి (డిఎల్‌డివో) గా సి.రామకృష్ణయ్యను నియమించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నుండి ఉత్తర్వులు అందాయి. డివిజన్‌లోని బద్వేలు, మైదుకూరు మున్సిపాలిటీలతో పాటు బద్వేలు, గోపవరం, పోరుమామిళ్ళ, కలసపాడు, కాశినాయన, బి.కోడూరు, అట్లూరు, బి.మఠం, దువ్వూరు మండలాల్లో జరిగే అభివృద్ధి పనులను పర్యవేక్షించడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ఈయన పర్యవేక్షిస్తుంటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూస్తామని పేర్కొన్నారు.

అభాగ్యులకు అన్నం పెట్టడం పుణ్యకార్యం : లయన్స్ క్లబ్

రామాపురం, సెప్టెంబర్ 7ప్రభాతవార్త:

అభాగ్యులకు, నిరాశయులకు అన్నం పెట్టి ఆదరించడం ఎంతో పుణ్య కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ టౌన్ రాయచోటి ఆధ్వర్యంలో రాయచోటికి చెందిన రాంగోపాల్‌రెడ్డి కూతురు బి. రుక్మీత పుట్టిన రోజు సందర్భంగా బుధవారం బండపల్లె కార్యక్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలిలో ఉన్న వారికి అన్నదానం పెట్టడం గొప్ప పుణ్య కార్యమని ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు లయన్స్ క్లబ్ ద్వారా నిర్వహిస్తున్నామని పేద ప్రజలకు సహాయం చేసే అవకాశం ఆ భగవంతుడు మానవులకు ఇచ్చిన గొప్ప వరమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ హరినాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు లయన్ వి. హరీష్ చంద్ర, సభ్యులు లయన్ బిఎంఆర్ నాగిరెడ్డి, దాత కుటుంబ సభ్యులు బి. యోశ్రిత, ఎ. శాంతకుమారి, స్థానికులు రామాంజులురెడ్డి, ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

పొలిట్ బ్యూరో సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు

రామాపురం, సెప్టెంబర్ 7ప్రభాతవార్త:

రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసరెడ్డికి అన్నమయ్య జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు దివ్యకుమార్ రెడ్డి, రామాపురం తెలుగు యువత ఉపాధ్యక్షుడు దివ్యకుమార్ రెడ్డి, మహేష్‌లు ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. మండలం తెదేపా నాయకులు లక్షుమయ్య, రాజ, తెలుగు యువత కార్యదర్శి రాజ్‌కుమార్, ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా గురువారం రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు.

ఆత్మహత్యల నివారణపై ప్రతిజ్ఞ

చిట్వేలి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త

తొందరపాటు నిర్ణయంతో భవిష్యత్తు గురించి ఆలోచించకుండా రక్తసంబంధీకులకు శోకాన్ని మిగుల్చుతూ ఆత్మహత్యలే పరిష్కారంగా నిండు జీవితాలను బలి తీసుకోవడం చట్టరీత్యా నేరమని ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం తమ సిబ్బందితో కలిసి సాయి జూనియర్ కళాశాల నందు తాత్కాలిక సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని, ఆత్మహత్యలు వద్దు, బతకడం ముద్దు అని, కష్టాలు వచ్చి పోతుంటాయి, జీవితం తిరిగి రాదని, మన జీవితం మనచేతుల్లోనే ఉందన్నారు. ఏ ఒక్కరు తాత్కాలిక సమస్యలకు భయపడి నిండు నూరేళ్ల జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థుల, ఉపాధ్యాయుల చేత పలికిస్తూ సామాజిక బాధ్యతగా ఆత్మహత్యల నివారణకు కృషి చేయాలని ప్రమాణం చేయించారు.కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసులరెడ్డి, అధ్యాపక సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం సమయంలో మార్పులు

ఎంపిడిఒ మోహన్

చిట్వేలి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త

మండల సర్వసభ్య సమావేశంలో మార్పు చేసినట్లు ఎంపిడిఒ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9న శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశాన్ని మధ్యాహ్నం 3 గంటలకు మార్పు చేశామని ఆయన అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండలాధ్యక్షులు టంగుటూరి చంద్ర హాజరవుతారన్నారు. మండలంలోని సర్పంచ్‌లు, అన్నిశాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని ఎంపిడిఒ తెలిపారు.

గణనాధుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే డా॥ సుధ

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 07 ప్రభాతవార్త :

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా నాలుగు రోడ్ల కూడలిలో ఆర్యవైశ్య వర్తక సంఘం, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య వినాయక స్వామికి పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. బుధవారం ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు, వార్డు కౌన్సిలర్ రాగిమాను రవితేజాతో పాటు పలువురు నాయకులు గణనాధుడిని దర్శించుకున్నారు. వారికి ఆర్యవైశ్య వర్తక సంఘం,ఉత్సవ కమిటీ సభ్యులు కె.వి.సుబ్బారావు, సగళా సురేష్ బాబు, ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, దొంతంశెట్టి కిషోర్, మేడా రాము, ముచ్చర్ల వెంకట సుబ్బయ్య, సముద్రాల విజయ్ కుమార్, సురేష్, దర్శి సుబ్రమణ్యం,ఆర్యవైశ్య ప్రముఖులు పలువురు నాయకులకు సాదరంగా ఆహ్వానం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువా, పూలమాలతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో సుమారు 100 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గణనాధునికి విశేష పూజలు నిర్వహించడం సంతోషకరం అన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా నాలుగు రోడ్ల కూడలిలో ప్రతి సంవత్సరం వినాయక చవితి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. వరసిద్ధి వినాయక స్వామి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్.వి. సుబ్బారావు, దర్శి సుబ్రమణ్యం, వైభవ్ ప్రసాద్, వెంకటేశ్వర్లుతో పాటు పలువురు వైకాపా నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

– మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, సెప్టెంబర్ 7ప్రభాతవార్త:

అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నంలేనిది ఏ ప్రాణి జీవించలేదని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం లక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ఉత్సవ కమిటీ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాంప్రసాద్‌రెడ్డి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేస్త్రి శ్యామ్ కానిస్టేబుల్ రాజు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో చాలా మంది ప్రజలు అన్నదాన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన చెప్పారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం అన్నప్రసాదాన్ని అందించే వారికి ఆ కాశి అన్నపూర్ణ అమ్మవారి అనుగ్రహం తప్పక ఉంటుందన్నారు. మనిషిని పూర్తిగా సంతృప్తపరిచేది అన్నదానమని రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భారీగా పాల్గొన్నారు.

పలు అన్నదాన కార్యక్రమం ప్రారంభోత్సవంలో సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి టౌన్, సెప్టెంబర్ 7ప్రభాతవార్త:

రాయచోటి టౌన్ పరిధిలో బుధవారం పలు వినాయక విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమంలో మాజీ టిటిడి పాలకమండలి తెలుగుదేశం నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు పాల్గొని అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్ప కార్యక్రమన్నా రు. కె.రామాపురం రామాలయం దగ్గర ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించి ఆరాధన కార్యక్రమం ప్రారంభించా రు. కె. రామాపురం, సరస్వతి నగర్ హోటల్ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని సందర్శించి అక్కడ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ప్రసాద్‌బాబు కు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి శాలువ కపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు లక్ష్మయ్య, సుగవాసి నాగేంద్రరావు, రిటైర్డ్ టీచర్ భక్తకోటి ధర్మ, అంజి, మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి మహీం ద్రా పలువురు పాల్గొన్నారు.

పరిశుద్ధమైన గాలిని పంచుకొందాం

– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం. కొండయ్య

రాయచోటి, సెప్టెంబర్ 7ప్రభాతవార్త:

నీలి ఆకాశం కోసం 3వ అంతర్జాతీయ స్వచ్ఛ వాతావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఆర్.కె.టి. రోడ్డు వరకు ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. కొండయ్య మాట్లాడుతూ పరిశుద్ధమైన గాలిని పంచుకొందామని, ధూళి, పొగలేని స్వచ్ఛమైన గాలి మానవులకు, భూమిపై ఉన్న అన్ని జీవు లకు అవసరమైన వనరు అని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ఆరోగ్య అంశంలో అన్నమయ్య జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.అన్ని అంశాలపై ప్రగతి పథంలో ముందుకు సాగుదామన్నారు.కార్యక్రమంలో ఐడిఎస్పీ జిల్లా బాధ్యులు డాక్టర్ రియాజ్ బేగ్, ఆర్బియస్కే బాధ్యులు డాక్టర్ గాలివీటి విష్ణువర్ధన్ రెడ్డి, యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం వైద్యాధికారి డాక్టర్ శారద, హెల్త్ అసిసె్టంట్లు యర్రపురెడ్డి, విశ్వనాథరెడ్డి, ఎస్. ఖాదర్‌బాషా, ఏఎన్ ఎంలు, వైఎస్సార్ క్లినిక్స్ సిహెచ్‌వోలు,
గ్రామ సచివాలయం ఏఎన్ఎంలు, ఆశా

సచివాలయాలను తనిఖీ చేసిన జేసి

చిన్నమండెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:

మండలంలోని కొత్తపల్లి, మల్లూరు సచివాలయాలను బుధవారం జెసి తమీమ్ అన్సారీయా ఆకస్మిక తనిఖీ చేశారు. ఆమె చిన్నమండెం మండల కేంద్రంలోని జగనన్న కాలనీ వద్ద రాస్తా స్థలాన్ని పరిశీలించారు. అనంతర ం రెండు సచివాలయాలను పరిశీలించి పింఛన్ల పంపిణీ తదితర పథకాల నిర్వహణపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వివిధ సమస్యలతో సచివాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందజేయాలని తెలిపారు.కార్యక్రమంలో తహశీల్దార్ రామాంజులునాయక్, ఎంపిడివో రహీం, విఆర్వో మల్లీశ్వరి, హౌసింగ్ ఏఈ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం బిజెపి నేతలు

మైదుకూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

ప్రభుత్వ వైఫల్యాలను వీధి సమావేశాలలో ఎండగడతామని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్నాటి ఎల్లారెడ్డి అన్నారు. మైదుకూరు పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎటు చూసినా భూ కబ్జాలు ,ఇసుక దందాల నడుస్తున్నాయని అభివృద్ధి మాత్రం ఎక్కడా కనిపించలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం వేసిన పునాది రాళ్లకే నిధుల విడుదల ఎప్పుడు చేస్తారని విమర్శించారు. మైదుకూరు నియోజకవర్గంలోని దువ్వూరు బ్రహ్మంగారిమఠం మండల కేంద్రాల్లో ప్రభుత్వ స్థలాలు ఉన్న బస్ షెల్టర్ నిర్మాణానికి ఐదు సెంట్ల స్థల కేటాయింపు చెయ్యలేని ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం కోసం స్థల కేటాయింపు వెంటనే కేటాయించి బస్‌స్టాండు నిర్మాణపు పనులు చేయించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లాలో ఈనెల 18నుంచి అక్టోబర్ 2వతేదీ వరకు సమావేశాలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా బద్వేలు రెవిన్యూ డివిజన్ పరిధిలో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు అధికార పార్టీ నాయకుల కబంధ హస్తాల్లో ఉన్నాయియన్నారు. దేవాలయాల సమీప ప్రాంతాల్లో మద్యం అమ్మకూడదనేని బంధన ఉన్నా ఆ నిబంధనలను అధికారులు తూట్లు పొడుస్తున్నారన్నారు. రెవిన్యూ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పాలకులు విఫలం చెందారని దుయ్యబట్టారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హరి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్‌రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ మాచునూరు సుబ్బరాయుడు ,మండలాల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్రఓబుల్రెడ్డి, రమణ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య ,రాజమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్జీవో కాలనీ వద్ద వైభవంగా తోటోత్సవం

విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 07 ప్రభాతవార్త : 26

పట్టణంలోని సిద్దవటం రోడ్ ఎన్జీవో కాలనీ వద్ద ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఉత్సవాలలో భాగంగా బుధవారం తోటోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా స్థాయిలో వినాయకునికి తోటోత్సవ కార్యక్రమాన్ని అందరినీ ఆకట్టుకునేలా చేపట్టారు. ఇందులో పార్వతీ, పరమేశ్వరుడుతో పాటు వివిధ రకాల ప్రతిమలు, కూరగాయలు, పండ్లు, చెరకు గడెలు, వివిధ రకాల ఆకులతో బద్వేలు ప్రాంత ప్రజలను ఆకట్టుకునే విధంగా తోటోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. స్వామివారి తోటోత్సవాన్ని తిలకించేందుకు ప